క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కవిటి: కవిటి సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు పలాస ఈఈ జి.ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కవిటి సబ్‌స్టేషన్‌కు రాజపురం నుంచి కొత్తగా 33 కేవీ లైన్ వైరింగ్ చేయడం, సబ్‌స్టేషన్ పరిధిలోని చెట్లు తొలగించడం వంటి పనులు చేపడుతున్నందున కవిటి టౌన్, గొండ్యాలపుట్టుగ, కవిటి కొత్తూరు, ప్రగడపుట్టుగ తదితర గ్రామాలకు సరఫరాను నిలిపి వేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కోడ్ ఉల్లంఘనలపై దృష్టి సారించాలి


మాట్లాడుతున్న సుదర్శన్‌దొర

ఇచ్ఛాపురం రూరల్: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి బి.సుదర్శన దొర అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంసీసీలు అమలు బృందాలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి సువిధ వెబ్ సైట్, యాప్‌ల ద్వారా మాత్రమే అనుమతులు జారీ చేయాలని, అసెంబ్లీ పరిధిలో 19 రకాల అనుమతులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎంసీసీ బృందాలు విస్తృతంగా పర్యటించాలని అన్నారు. సమావేశంలో ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాలకు చెందిన తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత వెల్లివిరియాలి


స్వామివారిని దర్శించుకుంటున్న రామారావు దంపతులు

ఇచ్ఛాపురం రూరల్: ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మికత వెల్లివిరియాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. సన్యాసిపుట్టుగ కల్యాణ వెంకటేశ్వర ఆలయం ప్రతిష్టా కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో శనివారం పాల్గొన్నారు. శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామికి పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసి యజ్ఞశాలను, హరేరామ హరేకృష్ణ నామ సంకీర్తన శాలను దర్శించుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నర్తు చామంతి, సల్ల దేవరాజు, ఇప్పిలి కృష్ణారావు, పులకల శ్రీరాములు, నీలాపు చంద్రయ్య, మాసుపత్రి వీరాస్వామి ఉన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి


సిబ్బందితో సమీక్షిస్తున్న సత్యన్నారాయణ

కంచిలి: ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగపర్చుకొనేలా అవగాహన కల్పించాలని జిల్లా స్త్రీనిధి ఏజీఎం వి.సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోంపేట క్లస్టర్ పరిధిలోని ఆరు మండలాల వైఎస్సార్ కేపీ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటుహక్కు వినియోగించుకొనే అంశంపైన సిబ్బందికి పలు సూచనలిచ్చారు. సమావేశం అనంతరం సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఏపీఎం పి.ఉమారాణి, స్త్రీనిధి మేనేజర్ చిట్టిబాబు సాహు, సీసీలు పాల్గొన్నారు.

గిరిజన గ్రామంలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ మూడోవార్డు పెంటిపద్ర గిరిజన గ్రామంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్.బి.ఎస్.వై.ఎం డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవాపథం కార్యక్రమంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా విద్యార్థులు రక్తదానం చేశారు. ఆర్ఐఎంఎస్ శ్రీకాకుళం వారిచే రక్తదానం కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రవీణకుమారి ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ సునీత, డాక్టర్ సంతోష్, ఎస్.తాతారావు, ఎన్ఎస్ఎస్ పీవో ఆనందరావు ఉన్నారు.

27న దివ్యాంగ పిల్లల వైద్య శిబిరం

కంచిలి: ఈ నెల 27వ తేదీన కంచిలి జెడ్పీహెచ్ పాఠశాల ఆవరణలో సమగ్రశిక్షా ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లల కోసం వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎంఈవో-1 ఎస్.శివరాంప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయా పాఠశాలలో నమోదైన దివ్యాంగు పిల్లలను శిబిరానికి తీసుకొని రావాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి

- ఎన్నికల ప్రచారంలో నాయకులు

సోంపేట:

త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నాయకులు కోరారు. పలు గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సోంపేట మండలంలోని తాళభద్ర , రాణిగాం, ఎర్రముక్కాం, సిరిమామిడి గ్రామాల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థిని పిరియా విజయ ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌తో కలిసి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోటుకు వెళ్లి వేతనదారులతో మాట్లాడి ఓటును అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ అధ్యక్షుడు బుద్దాన శ్రీకృష్ణ, కామేశ్వరరావు, పి.రాజేశ్వరి, కె.శ్రీనువాసరావు, పండు, పాతిన నాని ఉన్నారు. పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

వజ్రపుకొత్తూరు: అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు అన్నారు. పెద్దబొడ్డపాడు పంచాయతీ నారాయణపురం గ్రామంలో ప్రచారం చేశారు. పలాస ఎమ్మెల్యే అభ్యర్థి సీదిరి అప్పలరాజును గెలిపించాలని కోరారు. మంచినీళ్లపేటలో పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ వంక రాజు ప్రచారం నిర్వహించారు. ఉద్దానం రామక్రిష్టాపురంలో సర్పంచ్ చింత హేమారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, క్లస్టర్ ఇన్‌చార్జి దున్న బాలరాజు, తమ్మినేని డిల్లీరావు, ఉప్పాడ ఆనందరావు, యు.కామేశ్వరరావు, చింతాడ బాబూరావు ఉన్నారు.


వజ్రపుకొత్తూరు: మంచినీళ్లపేటలో ప్రచారం చేస్తున్న దువ్వాడ మధుకేశవరావు తదితరులు

ఇచ్ఛాపురం రూరల్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపే మనందరి అజెండా కావాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సోదరుడు రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన ఇచ్ఛాపురం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలసి ఇచ్ఛాపురం మండలంలోని ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోర పుష్ప మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశామని, సార్వత్రిక ఎన్నికల్లో సైతం ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా పిరియా విజయమ్మను గెలిపించుకొని తీరుతామని అన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్లు ఆశి పురుషోత్తమరెడ్డి, సాలిన ఢిల్లీ, మాజీ జెడ్పీటీసీ దక్కత ఢిల్లీరావు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, కౌన్సిలర్ బచ్చు జగన్, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, బాకి లక్ష్మీనారాయణ, ఆశి కృష్టారెడ్డి పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం రూరల్: ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులు

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

టెక్కలి: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ధర్మనీలాపురం గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, పార్టీ జనరల్ సెక్రటరీ జి.భాను ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనుంజయరావు పాల్గొన్నారు.

పలాస: రాష్ట్ర మంత్రి డాక్టరు సీదిరి అప్పలరాజుకు ఓటేసి అత్యధిక మెజారిటీలో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ నాయకులు కోరారు. పెదంచల పంచాయతీ పరిధి పెదంచల, మర్దరాజపురం, జగన్నాథపురం గ్రామంలో ప్రచారం చేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యుడు తలగాన శ్రీరాములు, సర్పంచ్ వరిశ రామారావు, దువ్వాడ రవి, చింతాడ మాధవరావు, ఎం.ఎస్ మూర్తి, మోహనరావు, కర్రా గంగాధరరావు పాల్గొన్నారు.


సోంపేట: సిరిమామిడిలో వేతనదారులతో మాట్లాడుతున్న పిరియా విజయ

కోటబొమ్మాళి: విశ్వనాథపురంలో ఎన్నికల ప్రచారాన్ని నాయకులు చేపట్టారు. ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, స్థానిక సర్పంచ్ పంకు చిరంజీవి,ఎంపీటీసీ సభ్యులు వాన అసిరినాయుడు, బొడ్డు అప్పన్న, బొడ్డు చెంచులు, కొండాల శిమ్మయ్య, నేతింటి సింహాచలం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, నాయకులు పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్, కవిటి రామరాజు, కాల్ల గణపతి, సనపల కృష్ణమూర్తి, రాంపాత్రుని శివారెడ్డి, మూల మోహన్, మక్క నారాయణరావు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 20వవార్డు శివాజినగర్‌లో పార్టీ నాయకులు ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి మంత్రి సీదిరి అప్పలరాజును గెలిపించాలని కోరారు. స్థానిక కౌన్సిలర్ అంబటి మాధురి, కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్, వార్డు ఇన్‌చార్జి అంబటి ఆనందరావు, నాయకులు మూల దయాకర్, కింతల బాబూరావు, కెళ్లి దుర్యోధన,పల్లి షణ్ముఖరావు, గజ్జి బాలయ్య, బమ్మిడి బాలకృష్ణ, మద్దిల రాజు, ఎలకల కామేశ్వరరావు మహిళలు కిరణ్‌దేవి, దట్టి పార్వతి ఉన్నారు.

మందస: డిమిరియా, ఉమాగిరి, జిల్లుండ గ్రామాల్లో ఎంపీపీ డొక్కరి దానయ్య, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, జిల్లుండ సర్పంచ్ చింతాడ శ్రీకావ్య ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా సీదిరి అప్పలరాజు, ఎంపీగా పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. నాయకుడు శిస్టు బాపూజీ, క్లస్టర్ ఇన్‌చార్జి బాడ జగన్నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్ డొక్కరి పాపారావు, తమిరి శంకర్, గౌడ మోహన్, తలగాన వెంకటరావు, డొక్కరి దండాసి, కొర్రాయి దుర్యోధన, పైల ప్రకాశ్, కుప్పాయి ధర్మారావు, సీర మాధవరావు, ఆనంద్, కర్రి దేవదాసు పాల్గొన్నారు.


టెక్కలి: ధర్మనీలాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు


పలాస: పెదంచలలో ప్రచారం చేస్తున్న దృశ్యం


కోటబొమ్మాళి: విశ్వనాథపురంలో నాయకుల ప్రచారం


కాశీబుగ్గ: ప్రచారంలో కౌన్సిలర్ మాధురి, కోఆప్షన్ సభ్యుడు సంతోష్


మందస: డిమిరియాలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

- జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా

కంచిలి: ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. కంచిలి పీహెచ్‌సీ ఆవరణలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సు, ఆరోగ్య అవగాహన శిబిరంలో ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రభుత్వ ఆరోగ్యం విషయంలో అందిస్తున్న ఉచిత సేవల్ని ప్రజలంతా సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుసల్లో అన్ని రకాల పరీక్షలు, మందుల్ని ఉచితంగా సరఫరా చేస్తున్నారన్నారు. ఈ సేవల్ని కాదని ప్రైవేటు సేవల కోసం ఖర్చుపెట్టి ఆర్థిక ఇబ్బందులు పడొద్దని అన్నారు. ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సంబంధిత పరీక్షల్ని సమీప ఆరోగ్య కేంద్రాల్లో ఎప్పటికప్పుడు చేయించుకొని, వారి ఆరోగ్య స్థితిని తెలుసుకొని, ఏమైనా లోపమున్నట్లు ఫలితాల్లో తెలిస్తే అప్పటి నుంచే మందులు వినియోగిస్తే ప్రాణాపాయం నుంచి చాలా వరకు తప్పించుకోవచ్చని అన్నారు. సదస్సులో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఆర్.సన్యాసినాయుడు, డీఎంహెచ్‌వో బి.మీనాక్షి, తహసీల్దార్ ఎం.వి.కె.ఎస్.రవి, సీఐ హెచ్.మల్లేశ్వరరావు, ఎస్సై జి.రాజేష్, ఎంపీడీవో నీరజ, న్యాయవాది బి.పురుషోత్తంయాదవ్, అవేర్‌నెస్ కమిటీ సభ్యుడు ఎస్.జి.బెనర్జీ పాల్గొన్నారు.


కంచిలి: మాట్లాడుతున్న జునైద్ అహ్మద్ మౌలానా

కిడ్నీ వ్యాధిగ్రస్తులు ధైర్యంగా ఉండాలి

సోంపేట: కిడ్నీ వ్యాధిగ్రస్తులు ధైర్యంగా ఉంటూ రోగాన్ని ఎదుర్కోవాలని జిల్లా న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జిల్లా న్యాయాసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోంపేట సామాజిక ఆస్పత్రి ఆవరణలో శనివారం ఉచిత వైద్యశిబిరం, న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించి మాట్లాడారు. కిడ్నీ రోగులకు సామాజిక ఆస్పత్రిలో మందులు, డయాలసిస్ సేవలు అందజేస్తున్నారన్నారు. చట్టాలపై అవగాహన కల్పించారు. సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఆర్.సన్యాసినాయుడు, డీఎంహెచ్‌వో మీనాక్షి, వైద్యాధికారులు తుంగాన వెంకటేష్, ఈవో వరప్రసాద్ పాల్గొన్నారు.

రూట్ మ్యాప్ పరిశీలన

నందిగాం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని 4, 11 సెక్టార్లలో ఉన్న గ్రామాల రూట్ మ్యాప్‌ను టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ శనివారం పరిశీలించారు. ఆయా సెక్టార్లలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి విద్యుత్, మంచి నీరు, టాయిలెట్స్, ర్యాంపు, ఫర్నిచర్ తదితర సౌకర్యాలను పరిశీలించారు. నాలుగో సెక్టార్‌లోని పెద్దినాయుడుపేట, పెద్దబాణాపురం, పాత్రునివలస, కవిటిఅగ్రహారం, మర్లపాడు, ప్రతాపవిశ్వనాథపురం, చెరుకుపల్లి పోలింగ్ కేంద్రాలను, 11వ సెక్టార్‌లోని పెంటూరు, బడబంద, కోటిపల్లి, శివరాంపురం, రౌతుపురం, సైలాడ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి రాత్రి ఉండేందుకు వీలుగా అనుకూలనాలు, ఎన్నికల సామగ్రి తరలింపునకు గల అవకాశాలపై ఆరా తీశారు. తహసీల్దారు వి.పద్మావతి, ఎంపీడీవో శివప్రసాద్, సెక్టోరల్ అధికారులు శోభారాణి, లక్ష్మునాయుడు, ఏపీఎం జాంభవతి, ఆర్ఐ కిరణ్, బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.


మర్లపాడులో సౌకర్యాలు తెలుసుకుంటున్న నూరుల్ కమర్

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

నందిగాం: ఆకులరఘునాథపురం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలోని సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి చెందారు. అంతకు ముందు స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలోని పోలింగ్ స్టేషన్ల వివరాలు, ఎన్నికల జరిగే తీరు, పోలింగ్ నమోదు వివరాలు, సమస్యాత్మక పరిస్థితులు, మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్‌లను తహసీల్దారు వి.పద్మావతి, ఎంపీడీవో శివప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే నందిగాం ఎస్సై మహ్మద్ అమిర్‌ఆలీను మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై పట్టు సాధించాలని సూచించారు. కలెక్టర్ వెంట టెక్కలి సబ్ కలెక్టర్ నూరూల్ కమార్, ట్రైనీ డీఎస్పీ సీహెచ్ రాజా, ఆర్ఐ కిరణ్, డీటీ భాగ్యలక్ష్మి ఉన్నారు.


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్

ఉద్దానం వాసుల నిరసన!

కాశీబుగ్గ:

ఉద్దాన ప్రాంతంలో ఎలుగుబంట్లు వరుస దాడులకు పాల్పడుతున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటూ స్థానికులు నిరసనకు దిగారు. వజ్రపుకొత్తూరు మండలం అనకాపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు ఎలుగుబంటి దాడిలో శనివారం ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలకు పలాస ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ క్రమంలో మృతదేహాలను తరలించే వాహనంతో ఉద్దాన ప్రాంతీయులు నిరసన వ్యక్తం చేశారు. కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద వాహనాలు నిలిపి ఫారెస్టు అధికారులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులు నచ్చచెప్పడంతో శాంతించారు. అనంతరం మృతదేహాలను స్వస్థలాలకు తరలించారు.


నినాదాలు చేస్తున్న ఉద్దానం వాసులు

ఎలుగు దాడి బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

కాశీబుగ్గ: ఉద్దాన ప్రాంతంలో ఎలుగుబంట్ల దాడిలో మృతి చెందిన, గాయపడిన కుటుంబాలను ఆదుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్ కోరారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. వజ్రపుకొత్తూరు మండలం అనకాపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు ఎలుగుదాడిలో చనిపోవడం విచారకరమన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

సోంపేట: ఆదర్శ పాఠశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి నోటిఫికేషన్ జారీ అయినట్లు సోంపేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నాజి వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ పరీక్ష రాస్తున్న, ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

‘దేశాభివృద్ధిని కోరుకోవాలి’

కాశీబుగ్గ: భారతదేశ అభివృద్ధికి అందరూ పాటుపడాలని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ పరిధిలో ఉన్న అమ్మ ఆశ్రమ అధిపతి, బ్రహ్మచారి రామానంద స్వామి అన్నారు. కాశీబుగ్గ పాత జాతీయ రహదారిలో ఉన్నటువంటి బంకేశ్వరి ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ అభివృద్ధికి అందరూ పాటుపడాలని..తమ వంతుకూడా సహకరిస్తామన్నారు.

టీబీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

మందస: ప్రపంచ క్షయ నివారణా దినోత్సవాన్ని మందసలో శనివారం నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. అనతరం జరిగిన సమావేశంలో డాక్టర్లు మాట్లాడుతూ.. టీబీ సోకితే మందులు సక్రమంగా వాడాలని సూచించారు. వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు నాగసాయి, మద్దిల సంపత్‌రావు, సంతోషిణి ఉన్నారు.

ప్రతి నీటిబొట్టును సంరక్షించాలి

పలాస: ప్రతి నీటి బొట్టును సంరక్షించాలని బ్రాహ్మణతర్లా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎ.మధుబాబు చెప్పారు. ప్రపంచ జలది నోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ హరిత క్లబ్ ఆధ్వర్యంలో వందేళ్లలో నీటి లభ్యత, వినియోగంపై జరిగిన మార్పులు,ఆవశ్యకతను తెలిపే నాటికను శనివారం ప్రదర్శించారు. సైన్సు ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి


మాట్లాడుతూ డీఈవో వెంకటేశ్వరరావు

కాశీబుగ్గ: విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని డీఈవో కె.వెంకటేశ్వరరావు అన్నారు. రామక్రిష్ణాపురం గ్రామంలోని శ్రీసత్యసాయి విద్యావిహార్‌లో శనివారం కిడ్స్ కన్వేన్సన్ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టిసారించాలని డీఈవో పేర్కొన్నారు. పలాస మండల విద్యాశాఖ అధికారి సత్యం, ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ కుటుంబాలు

మందస: మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో కొంకడాపుట్టి పంచాయతీ బంజిరియువరాజపురంలో శనివారం జరిగిన కార్యక్రమంలో టీడీపీకి చెందిన పలు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి మంత్రి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీవైఆర్‌పురం నుంచి పార్టీలోకి పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరడం శుభపరిణామమన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరినవారిలో జారు శాంతమ్మ, చంద్రశేఖర్, పాపమ్మ, ఇప్పిలి శంకరరావు, కిషోర్, భవాని, లక్ష్మీనారాయణ, సింహాద్రి, ద్రౌపది, రాజు, స్రవంతి, జగన్నాథ్, చంద్రమ్మ, శ్రీకాంతు, చంపావతి, యశోద, ధనలక్ష్మి, కరువు, రత్నాలు, తివరావు, తిరుపతి, చంప, బాలు, శాంతి, రత్నాలు తదితరులు ఉన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, సర్పంచ్ మజ్జి కుమారచంద్ర, ఎంపీటీసీ సభ్యుడు సవర హరి నారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, యువజన కార్యదర్శి శానాపతి కిశోర్‌కుమార్, సీనియర్ నాయకుడు గౌడు కురా, సచివాలయం కన్వీనర్ నాగేశ్వర జయరాం, క్లస్టర్‌ఇన్‌చార్జి నాగేశ్వర బృందావన్, వీజీపురం సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ, నౌగాపు నాగేశ్వరరావు, అగ్గున్న శివకుమార్ ఉన్నారు.


టీడీపీ కుటుంబాలను ఆహ్వానిస్తున్న మంత్రి అప్పలరాజు

అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు

- ఇచ్ఛాపురం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయ

కంచిలి: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ అన్నారు. అంపురం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఆమె శనివారం పర్యటించారు. ఉపాధి హామీ పథకం వేతనదారులతో సమావేశమై ఈ పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధిని, లబ్ధిదారులు పొందిన పథకాల లబ్ధిని వివరించారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, అంపురం సర్పంచ్ మద్ది మోహిని, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యురాలు పొందూరు మాధవి, పార్టీ నాయకులు అప్పారావు, శ్రీధర్, దుర్గాసి ధర్మారావు ఉన్నారు.


అంపురంలో మాట్లాడుతున్న పిరియా విజయ

ఓటు హక్కును వినియోగించుకోవాలి


టెక్కలిలో అవగాహన ర్యాలీ


ఇచ్ఛాపురం: బైక్ ర్యాలీ చేస్తున్న దృశ్యం

టెక్కలి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ శనివారం పట్టణంలో స్వీప్ అవగాహన ర్యాలీను నిర్వహించారు. తహసీల్దారు బాలమురళీకృష్ణ, ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులంతా ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేడ్కర్ జంక్షన్ వద్ద మానవహారం చేసి ప్రతిజ్ఞ చేశారు.

ఇచ్ఛాపురం: ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీని ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి సుదర్శన దొర ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం నుంచి పురుషోత్తపురం, అమీన్‌సాహెబ్‌పేట, దాసన్నపేట కూడలి, రథం వీధి మీదుగా బెల్లుపడ గ్రామం వరకూ బైక్ ర్యాలీ చేశారు. తహసీల్దార్ ఎం.బి.అప్పారావు ఉన్నారు.

కోటబొమ్మాళి: ఓటు వజ్రాయుధమని తహసీల్దార్ పి.లచ్చపాత్రుడు అన్నారు. కోటబొమ్మాళి నుంచి కొత్తపేట వరకూ ఓటు హక్కుపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్తపేట జంక్షన్‌లో మానవహారం చేపట్టారు. ఎంపీడీవో వై.పద్మజ, డీటీ కె.రాము, ఆర్ఐ శివరామక్రిష్ణ, వీఆర్వో రాము ఉన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ఓటును సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. పలు గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలతో ఓటు హక్కుపై అవగాహన సదస్సులను ఏర్పాటు చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 15వ తేదీలోగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.


కోటబొమ్మాళి: కొత్తపేటలో మానవహారం


ఇచ్ఛాపురం రూరల్: సంఘీభావం తెలుపుతున్న మహిళలు